# చిన్నినా పొట్టకు

కోపూరి పుష్పాదేవి

"ఏమంటున్నాడు మీ తమ్ముడు...?" అడిగాడు బలరామ్ ఎదురింటికెళ్ళి ఫోను మాట్లాడి వచ్చిన వైదేహిని. బిల్లుకట్టక పోవడంతో వాళ్ళ ఫోను డిస్కనెక్టు అయ్యి మూడు నెలలు అవుతోంది.

"ఆఁ ఏముంది మామూలే... మనకు డబ్బు పంపిద్దామనే అనుకుంటున్నాట్ట... ఏవేవో అనుకోని ఖర్చులు వస్తున్నాయట... ఈ నెలలో కారు కొనమని విశాలి గొడవ చేస్తోందట..."

"ఇంకేమిటి సంగతులు...?"

"ఏముంటాయి కొత్త సంగతులు...? ప్రాజెక్టు వర్కు, పని ఎక్కువ... తీరికలేదు... బిజీబిజీ...! ఇవేగా వాళ్ళు ఎప్పుడూ చెప్పే సంగతులు... అయినా, ఇంకా మనం సారథిమీద ఆశలుపెట్టుకోవడం మన బుద్ధి తక్కువ. రాజకీయ నాయకుడిలా వాగ్దానాలు చెయ్యడమే గానీ, నెరవేర్చే శక్తి వాడికి లేదు" అన్నది కోపంగా వైదేహి.

"సరే... సరే... వదిలెయ్. ఆవేశపడకు. ముందు నువ్వు అన్నం తిను చాలా టైమయింది" అన్నాడు బలరామ్ మంచంమీద నుంచి.

❖ ❖ ❖

వైదేహి, సారథి అన్నదమ్ముల పిల్లలు. ఇద్దరూ ఏకైక సంతానాలే. ఒకసారి వైదేహి అమ్మానాన్నా, సారథి అమ్మానాన్నా నలుగురూ కలిసి ఒక పెళ్ళికి వెళ్ళివస్తూ దురదృష్టవశాత్తూ బస్ యాక్సిడెంట్లో చనిపోయారు. అప్పటికి వైదేహికి పదిహేడు ఏళ్ళుంటాయి. సారథి పదేళ్ళవాడు. తల్లిదండ్రులిద్దర్నీ ఒకేసారి కోల్పోయి పెను దుఃఖంలో వున్న వైదేహి అదేకష్టంలో వున్న తమ్ముణ్ణి దగ్గరకు తీసుకున్నది... ఓదార్చింది... నేనున్నానని ధైర్యం చెప్పింది. ఆదరించే దగ్గరి వాళ్ళు కూడా ఎవరూ లేని వాళ్ళిద్దరూ ఒకరికి ఒకరు అండా దండా అయ్యారు.

ఆర్థిక ఇబ్బందులవల్ల తను చదువు మానేసింది వైదేహి. అప్పటికి ఇంటర్ పూర్తిచేసిన ఆమె చిరుద్యోగం చేస్తూ సారథిని చదివించసాగింది. వీరిని ఇంత కష్టం లోనూ ఆదుకున్నది ఒకేఒక్కడు... దూరపు బంధువైన బలరామ్.

మనోవేదనను మాయపుచ్చి వైదేహి ఉద్యోగంలోనూ, సారథి చదువులోనూ నిమగ్నమయిపోయారు. అయిదు సంవత్సరాలు అతి భారంగా గడిచాయి. సారథి ఫస్టు క్లాసులో టెన్త్ పాసయ్యాడు. అతడిని కాలేజ్లో చేర్పించి చదివించడం తనవల్ల కాదేమోనని వైదేహి బెంగపెట్టుకుంది.

ఈ సమయంలో వైదేహికి ఒక బంగారు అవకాశం ఆమె తలుపు తట్టింది. ఆమె వ్యక్తిత్వం నచ్చిన బలరామ్ ఆమెను తన జీవితంలోకి ఆహ్వానించాడు. బలరామ్ ఆస్తిపరుడు కాదు. కానీ, మంచి, మానవత్వాలే సిరిసంపదలుగా భావించే గుణసంపన్నుడు. ఇక సారథి చదువు ఇంజనీరింగ్ పూర్తి చేసేవరకు నిరాటంకంగా కొనసాగింది. అతనిప్పుడు ఉద్యోగ ప్రయత్నాల్లో ఉన్నాడు.

వైదేహి బలరామ్ల పచ్చని కాపురం చూసి విధికి కన్నుకుట్టిందేమో... స్కూటర్ యాక్సిడెంట్ రూపంలో బలరామ్ను క్రూరంగా దెబ్బకొట్టింది. వెన్నెముకకు బలమైన దెబ్బ తగలడంతో, కాళ్ళూ చేతులూ చచ్చుబడిపోయి, అతను మంచానికి పరిమితమయిపోయాడు. అతని వైద్యానికి చాలా డబ్బు కావాలని చెప్పారు డాక్టర్లు. వైదేహి శోకసముద్రంలో మునిగిపోయింది.

ఒక్కొక్కరి జీవితాలు అంతేనేమో... దెబ్బమీద దెబ్బలా అన్ని దెబ్బలూ వారికే తగులుతుంటాయి. రోడ్డు ప్రమాదం అప్పుడు వైదేహికి తల్లిదండ్రుల్ని దూరం చేస్తే ఇప్పుడు భర్తను జీవశ్ఛవం చేసింది. మానేసిన చిరుద్యోగమే మళ్ళీ ఆధారమైంది ఆమెకి. ఆ జీతం డబ్బులతో భర్తకూ తనకూ భోజనం వరకూ గడుస్తోంది. కానీ, బలరామ్కు అత్యవసరమైన వైద్యం చేయించలేకపోతోంది వైదేహి.

ఉదయాన్నే లేచి, పసిపిల్లవాడిలా మారిన భర్తకు సకల సపర్యలూ చేసి, వంటచేసి అతనికి తినిపించి, తను తిని, వెళ్ళి ఉద్యోగ ధర్మం నిర్వర్తించేసరికి ఆమె డస్సిపోతోంది. తిరిగి సాయంత్రం పని నుంచి వచ్చాక మళ్ళీ పని మొదలు. ఈ అవిశ్రాంత పనిభారంతో ఆమె నవ నాడులూ కృంగిపోతున్నాయి. తోటకూరకాడలా వాడి, వాలిపోతోంది. తమ్ముడు ఆర్థికసాయం చేస్తే భర్తను తిరిగి మామూలు మనిషిని చేసుకోవాలని ఆమె తపించి పోతోంది. చీకట్లో చిరుదీపంలా ఆ ఆశ ఒక్కటే ఆమెకు గొప్ప ధైర్యాన్నిస్తోంది.

తొందరగానే సారథికి బెంగుళూరులో ఉద్యోగం దొరికింది. విప్రోలో సాఫ్ట్వేర్ ఇంజనీరుగా పెద్ద జీతగాడయ్యాడు. ఆరోజు ఫోనులో అక్కకు చెప్పాడు సంతోషంగా... "అక్కా ఇక నీ కష్టాలు గట్టెక్కినట్లే. నేను జీతంలో పొదుపు చేసి నెలనెలా డబ్బు పంపిస్తుంటాను. బావకు మంచి వైద్యం చేయించు..." అని.

"అతడు తమ్ముడు కాదు. కన్నబిడ్డే..." అనిపించింది వైదేహికి. ఇక బలరామ్ చకచకా నడుస్తూ మామూలుగా ఆఫీసుకు వెళ్ళిపోతున్నట్లు ఒక మనోహర దృశ్యం ఆమె కళ్ళముందు కదలాడి ఆనందంతో పొంగి పోయింది.

❖ ❖ ❖

నెల గడిచింది. మనియార్డర్ కోసం ఎదురు చూస్తోంది వైదేహి. "అక్కా... బొత్తిగా మంచి బట్టలు లేవు. ఆఫీసుకు వెళ్ళడానికి ఇబ్బందిగా ఉంటోంది. అందుకని బట్టలు కొనుక్కున్నాను. పై నెలలో తప్పక పంపుతానని" ఫోను.

పై నెలలో "బస్సుల్లో, ఆటోల్లో ఆఫీసుకు వెళ్ళడానికి కష్టంగా ఉందని బైక్ కొనుక్కున్నానంటూ"

ఆ పై నెలలో "స్నేహితుల రూముల్లో ఇంకా ఎన్నాళ్ళుంటానని ఒక ఇల్లు అద్దెకు తీసుకున్నాను. ఇంటి సామాన్లు కొనుక్కున్నానని"

ఇలా సంవత్సరానికి పన్నెండు నెలలే గానీ, అతనికి ఇరవై నాలుగు ఖర్చులు... పాపం... సారథి మాత్రం ఏం చెయ్యగలడు...? బలరామ్కి మంచం సహవాసం తప్పడంలేదు.

మరికొన్నాళ్ళుపోయాక, అక్కా... మా ఆఫీసులో పనిచేసే విశాలి నన్నిష్టపడుతోంది. నాకూ ఆమె అంటే ఇష్టమే. అందువల్ల మొన్న పదిహేనో తారీఖున సింపుల్గా రిజిష్టర్ మ్యారేజ్ చేసుకున్నాం..." అన్నాడు ఫోనులో.

"చాలా సంతోషం రా తమ్ముడూ... మరదల్ని ఒకసారి తీసుకువచ్చి చూపించు..." అన్నది వైదేహి మనస్ఫూర్తిగా.

కనీసం ఆ తీరకకూడా లేదు సారథికి.

ఫోను సంభాషణలు సాగుతున్నాయి. నెలలు గడుస్తున్నాయి. "అక్కా ఏమనుకోకు. ఈనెల ఏదోవిధంగా చూసి పంపిస్తాను అంటాడు" పై నెలలోనూ ఆ మాటే... ఆ పై నెలలోనూ అదేమాట....

అస్సలు మాట తప్పేవాడు కాదు మరి సారథి.

మరో మూడు నెలలకు మరో చల్లనిమాట చెప్పాడు "అక్కా శుభవార్త... మీ మరదలు నెల తప్పింది" అని.

"చాలా సంతోషంరా తమ్ముడూ... కనీసం తల్లినీ, బిడ్డనూకలిపి ఒకసారి చూపించు" అన్నది వైదేహి.

"ఏం చేయనక్కా... నాకూ వద్దామనే ఉంది. నీకు



పెన్నా శివరామకృష్ణకు ప్రతిష్ఠాత్మక 'ఉమ్మడిశెట్టి సాహితీ అవార్డు'ను ప్రదానం చేస్తున్న డా॥ రాధేయ మరియు కె.శివారెడ్డి, నందిని సిధారెడ్డి, అదృష్టదీపక్ తదితరులు వున్నారు.

60

రాతలేమో ఉత్తర దక్షిణాలు
ఈ ముడి విప్పమ్మా?'' అన్నాను
''పెత్తాత కలంనిండా ఛాదస్తం
చింతాత కలంనిండా చైతన్యం'' అని
అమ్మ చప్పున్నే ముడి విప్పేసింది
చింతాత గదిలో లేనప్పుడు కలం కాజేశాను
పెరట్లో ఓ మూల కూర్చుని పాళీనాలుకా పీకేశాను
పాడైపోయాయి చొక్కాలాగూ
సిరా ఒలికిపోయి!
చివరంటా విదిలించా
'చైతన్యం' మాత్రం కన్పించలా!
అమ్మ చూణ్ణే చూసింది
అమ్మో! అనిపించింది
''చైతన్యం... చైతన్యం...
చైతన్యం... చూద్దామని...''
ఏడుపు లంకించుకున్నాను
''చైతన్యం కనిపించటానికదేం
చింతపండా నాన్నా'' అని
సముదాయిస్తున్న అమ్మను
సంతోషంతో కౌగిలించుకున్నాను

* * *

చింతాతను చూడ్డానికి బోల్డెంత మంది వచ్చేవాళ్ళు
చాక్లెట్లు కూడా తెచ్చేవాళ్ళు
చెప్పొద్దూ? చింతాత సేయితం మహత్యం!
చింతాత సిగరెట్లు తాగుతాడు, కదా!
అయితే, అందరిలా కాదు
అందులోనూ ప్రత్యేకత!
అప్పట్లో అదో చూడముచ్చట నాకు...
మద్యం కూడా తీసుకునే వాడుట!
అప్పుడల్లా అమ్మ హటాత్తుగా వచ్చి
నన్ను అక్కణ్ణుంచి తీసుకుపోయేది
మద్యం తీసుకునే వేళ అదేనని
నాకు అట్లా అట్లా తెలిసింది

* * *

చింతాత రాసిన సిన్మా పాటొకటి
అమ్మ అప్పుడప్పుడూ కమ్మగా పాడేది
అప్పుడల్లా నా గొంతూ శ్రుతి కలిపేది

* * *

చిత్రంగా చింతాతకు జబ్బు చేసింది
వైద్యుడు సిగరెట్టూ మద్యం మానేయమన్నాట్ట!
చింతాత అంతపనీ చేశాడు
ఆయన అనుకుంటే అంతే మరి
ఎంత ఇష్టమో చింతాతకు అవంటే...
అవంటే... ఆరో ప్రాణం!
పాపం! అవి... లేకుండా... చింతాత...
ఇంక ఊహించలేకపోయాను
''ఈ జబ్బు మార్వాడీ అప్పులాంటిది
ఇది తీరదు కుదరదు'' అనేవాడు
అట్లాగే వెళ్ళిపోయాడు
ఆఖరికి సిగరెట్‌నూ, మద్యాన్నీ
అందర్నీ శాశ్వతంగా వదిలేసి!

* * *

సిగరెట్టూ మద్యం అక్కడ దొరుకుతాయో? లేదో?
'మద్యం దొరుకుతుందని'
ఒకసారి పెత్తాత పద్యంలో విన్న గుర్తు!
ఆ... గుర్తొచ్చింది?
పరమాన్నం తినేప్పుడు
'పద్యాల్లో చెప్పే పై లోకాలు
ఉండనే వుండవని''
చింతాత చెప్పాడు, అవును
చింతాత చెప్పాడు, పాపం
చింతాత...
చింతాత...
చిం...తా..త...

ఎల్.భూదేశ్వర్రావ్

డబ్బు పంపిద్దామనే ఉంది. కానీ ఏదో ఒక ఇబ్బందీ, ఖర్చు మీద ఖర్చూ వస్తూనే ఉన్నాయి. త్వరలో మీ మరదల్ని తీసుకుని వస్తాను చూడు...'' అన్నాడు.

అన్నట్లుగానే, పాపం ఎంతో కష్టపడి, మొత్తానికి భార్యను తీసుకువచ్చాడు. వైదేహి ఆనందంతో ఉబ్బి తబ్బిబ్బయింది. సాక్షాత్తూ ఆ లక్ష్మీనారాయణులే తన ఇంటికి వచ్చినట్లు సంబరపడింది. వారికి సకల మర్యాదలూ చేసింది. తన ఓపికకు తగినట్లు మరదలికి తన ఇంట్లో శ్రీమంతం చేసి చీరాసారె పెట్టి పంపింది.

మరో నాలుగు నెలలకు మరీ మంచి వార్త చెప్పాడు సారధి. ''అక్కా వెరీ వెరీ గుడ్ న్యూస్... పాప పుట్టింది. తల్లీ బిడ్డా క్షేమంగా ఉన్నారు. కొద్దిగా ఇబ్బందిగా ఉంది. డబ్బు ఏమన్నా సర్దుబాటు చెయ్యగలవా అక్కా...?'' ■